**Acts**

*1*

# అపొస్తలుల కార్యములు

## రచయితను గూర్చి...

ఈ గ్రంథమును కూడ లూకా సువార్త రచయిత, పౌలుచే ప్రియమైన వైద్యునిగా పిలువబడిని లూకాయే. లూకా సువార్తను గూర్చిన ఉపోద్ఘాతములో ఇతనిని గూర్చి వ్రాయుట జరిగినది గనుక తిరిగి ఇక్కడ వ్రాయుట లేదు.

## గ్రంథమును గూర్చి....

లూకా సువార్తను ప్రారంభించిన విధముగానే దీనిని కూడా లూకా థియోఫిలాను ఉద్దేశించి లేక సంభోధించి వ్రాసియున్నాడు. క్రీ.శ.63 వరకు జరిగిన సంగతులనన్నిటిని ఈ గ్రంథములో వ్రాసియున్న కారణముగా లూకా దీనిని క్రీ.శ 63 తరువాతనే వ్రాసియుండ వచ్చును. యెరూషలేము నాశనమును గూర్చి ఈ గ్రంథములో ప్రస్తావన లేని కారణముగాను, పౌలు మరణమును గూర్చి కూడా ప్రస్తావించని కారణముగాను దీనిని రచయిత క్రీ.శ 70కి ముందుగానే వ్రాసి యుండవచ్చునని నమ్మబడుచున్నది. ఈ గ్రంథ రచయిత ముఖ్య ఉద్దేశ్యము కేవలము యూదులకే పరిమితమైన క్రీస్తు రక్షణ సువార్త సర్వలోకమునకు సంబంధించినదనే విషయాన్ని బయలుపరచుటయే. పౌలు అన్యులలో సువార్తను ప్రకటించుటకు పూర్వమే అట్టి ప్రక్రియ ప్రారంభింపబడినట్లుగా, ఆనాటి పరిస్థితులు, క్రైస్తవులను చెదరగొట్టిన హింసలు, స్తెఫను చావు, ఫిలిప్పు పరిచర్య, సౌలు మారుమనస్సు, కొర్నేలి మారుమనస్సు, అన్యులలో సువార్త ప్రకటించుటకు పూనుకొనిన అంతియొకయ సంఘం. మరియు సంఘ స్థాపన వంటి విషయాలు మనం ఈ గ్రంథంలో చూడవచ్చును. లూకా అపొస్తలులందరి కార్యములను గూర్చి గాక కేవలము అపొస్తలులైన పేతురు, పౌలు పరిచర్యను ఈ గ్రంథములో విపులముగా వివరించాడు. స్తెఫను, ఫిలిప్పు, బర్నబాలను గూర్చిన విషయాలు కూడా కొన్నింటిని ప్రస్తావించాడు. క్రీస్తు సువార్త మొట్టమొదటిగా యెరూషలేములోను, యూదయ సమరయలోను, తరువాత భూదిగంతముల వరకు అనగా ఆ కాలములో సర్వలోకములకు ఏక చక్రాధిపత్యముగా నేలిన రోమా మహా సామ్రాజ్యపు ముఖ్య పట్టణములలో ప్రకటింపబడెనన్న సత్యము ఈ రచయిత వివరించాడు. ఈ గ్రంథములో మొదట అపొస్తలులు సువార్త ప్రకటించుటకు సిద్ధపడుట, పేతురు ద్వారా యూదులకు సువార్త ప్రకటింపబడుట, అన్యులలో సువార్తను ప్రకటించుటకు సంఘము సువార్తికులను సిద్ధపరచుట మొదలైన అంశములు మొదటి 12 అధ్యాయాలలో వ్రాయబడినవి. ఆపైన 13వ అధ్యాయము నుండి సువార్త అన్యజనులలో ప్రకటించబడుట, పౌలు యొక్క నాలుగు సువార్త ప్రయాణములు, యెరూషలేములో పౌలు పట్టబడుట, చెరసాలలో ఉంచబడుట, రోమాకు ఖైదీగా కొనిపోబడుట మొదలగు విషయాలు రోమాలో పౌలు గడిపిన జీవితమును గూర్చి మనము చూడవచ్చును. ఈ గ్రంథములోని 1007 వచనములు 28 అధ్యాయములుగా విభజించబడినవి.

## అపొస్తలుల కార్యములు - అనుక్రమణిక

| అధ్యా. వచ | పాఠ్యసారాంశము |
|---|---|
| 1:1-5 | యేసుక్రీస్తు పునరుత్థానము-ఆయన తన శిష్యులకు ఇచ్చిన సందేశము |
| 1:6-11 | యేసుక్రీస్తు ఆరోహణమైన విధము |
| 1:12-14 | అపొస్తలులు ఏకమనస్సుతో యెడతెగక ప్రార్థన చేయుట |
| 1:15-26 | యూదా స్థానములో మత్తీయను ఎన్నుకొనుట |
| 2:1-4 | పెంతెకోస్తు దినమునందు పరిశుద్ధాత్మ ఆకాశము నుండి దిగివచ్చుట |
| 2:5-13 | జనులు గుంపులుగా మేడ గది వద్దకు తరలివచ్చిరి |
| 2:14-36 | పెంతెకోస్తు నాడు పేతురు ప్రసంగము |
| 2:37-41 | మూడువేల మంది వాక్యము నంగీకరించుట |
| 2:42-47 | పెంతెకోస్తు నాడు పేతురు ప్రసంగము |
| 3:1-11 | కుంటి బిక్షకుడు స్వస్థత నొందుట |
| 3:12-26 | దేవాలయములో పేతురు ప్రసంగించుట. |
| 4:1-4 | పేతురు యోహానులు సభ యెదుట నిలుచుట |
| 4:5-14 | అపొస్తలులు ధైర్యముగా క్రీస్తుని గూర్చి సాక్ష్యమిచ్చుట |
| 4:15-22 | పేతురు, యోహానులు వారికి ఉత్తరమిచ్చుట |
| 4:23-31 | పేతురు యోహానులు స్వజనుల యొద్దకు వచ్చుట |
| 4:32-37 | భక్తులు తమకు కలిగిన దంతయు సమిష్టిగా ఉంచుకొనుట |
| 5:1-11 | అననీయ సప్పీరాల మరణము |
| 5:12-16 | అపొస్తలులు  చేసిన అద్భుతములు |
| 5:17-25 | పేతురు యోహానులు బంధింపబడి దేవదూత ద్వారా విడిపింపబడుట |
| 5:26-33 | అపొస్తలులు క్రీస్తుని గూర్చి మహాసభ యెదుట సాక్ష్యమిచ్చుట |
| 5:34-42 | గమలీయేలు పేతురు యోహానులను విడుదల చేయుట |
| 6:1-7 | ఏడుగురు సంఘపెద్దలను నియమించుట |
| 6:8-15 | స్తెఫను మహాసభ యెదుటికి తేబడుట |
| 7:1-53 | స్తెఫను ప్రసంగము |
| 7:54-60 | స్తెఫను మరణము |
| 8:1-4 | సౌలు ద్వారా క్రైస్తవుల హింసలు-వారు చెదరి పోవుట |
| 8:5-8 | ఫిలిప్పు సమరయలో క్రీస్తును ప్రకటించుట |



**Acts**

**2**

| | |
|---|---|
| 8:9-13 | గారడీవాడైన సీమోను బాప్తిస్మము-ఫిలిప్పును యెడబాయకుండుట |
| 8:14-25 | సీమోను దుర్బుద్ధి |
| 8:26-40 | ఫిలిప్పు-ఐతియోపీయుడైన నపుంసకుడు |
| 9:1-9 | సౌలు మారుమనస్సు పొందుట |
| 9:10-22 | సౌలు మరి యెక్కువగాబలపడి యూదులను కలవర పరచుట |
| 9:23-31 | యూదులు సౌలును చంప నుద్దేశించుట-శిష్యులాతనిని తప్పించుట |
| 9:32-35 | పేతురు లుద్దలో ఐనయను స్వస్థ పరచుట |
| 9:36-43 | పేతురు చనిపోయిన దొర్కాను బ్రతికించి పరిశుద్ధుల కప్పగించుట |
| 10:1-8 | పేతురు-శతాధిపతియైన కొర్నేలీ |
| 10:9-18 | పేతురుకు కలిగిన దర్శనము |
| 10:19-33 | ఆ దర్శనమునను సరించి కొర్నేలీ యొద్దకు వెళ్ళుట |
| 10:34-43 | పేతురు ప్రసంగము |
| 10:44-48 | అన్యులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుట |
| 11:1-18 | పేతురు-శతాధిపతియైన కొర్నేలీ |
| 11:19-24 | అంతియొకయలో అన్యులనుండి వచ్చిన సంఘము |
| 11:25-30 | పౌలు బర్నబాలు యెరూషలేమునకు పంపబడుట |
| 12:1-5 | హేరోదు పెట్టిన బాధలు-పేతురు చెరసాలలో |
| 12:6-11 | పేతురు చెరసాలలో నుండి దేవదూత ద్వారా విడిపింపబడుట |
| 12:12-19 | పేతురు మార్కు తల్లియైన మరియ ఇంటికి వచ్చుట |
| 12:20-25 | హేరోదు మరణము |
| 13:1-3 | అంతియొకయలోని సంఘము |
| 13:4-12 | పౌలు బర్నబాలు కుప్రలోనుండుట |
| 13:13-41 | పిసిదియలోని అంతియొకయ |
| 13:42-52 | అనేక మంది భక్తిపరులు పౌలును బర్నబాను వెంబడించుట |
| 14:1-7 | కొందరు వారి మీద పడి రాళ్లు రువ్విచంపవలెనని యుండిరి |
| 14:8-18 | లుస్త్రలో బలహీన పాదములుగల ఒకడు గంతులు వేసి నడచుట |
| 14:19-28 | పౌలు మీద రాళ్లు రువ్వి చంపబోవుట.అంతియొకయకు తిరిగి వచ్చుట |
| 15:1-6 | అన్యజనులలోనుండి వచ్చిన క్రైస్తవులు-మోషే ధర్మశాస్త్రము |
| 15:7-21 | అన్యజనులలోనుండి వచ్చిన క్రైస్తవులు-మోషే ధర్మశాస్త్రము |

| | |
|---|---|
| 15:22-35 | యెరూషలేముసభ-అన్యజనులలోనుండి వచ్చిన క్రైస్తవులకు లేఖ |
| 15:36-41 | పౌలు బర్నబాలు విడిపోవుట |
| 16:1-5 | తిమోతి లుస్త్రలో పౌలును కలిసికొనుట |
| 16:6-15 | మాసిదోనియ పోవుటకు రాత్రి వేళ పౌలునకు దర్శనము |
| 16:16-18 | పుతోను అను దయ్యము పట్టినదై సోదె చెప్పుచుండెడి చిన్నది |
| 16:19-24 | పౌలు సీలలు చెరసాలలో వేయబడుట |
| 16:25-34 | చెరసాల నాయకుడును అతని యింటి వారును బాప్తిస్మము పొందుట |
| 16:35-40 | వారు చెరసాలలో నుండి వెలుపలికి వచ్చి లూదియ యింటికి వెళ్లిరి |
| 17:1-9 | థెస్సలొనీకేలో పౌలు |
| 17:10-15 | బెరయలో గ్రీసు దేశపు స్త్రీలు, పురుషులు చాలామంది విశ్వసించిరి. |
| 17:16-21 | ఏథెన్సు పౌలు |
| 17:22-31 | పౌలు అరియొపగు అను సభలో మాటలాడుట |
| 17:32-34 | మృతుల పునరుత్థానము గురించివిని కొందరు అపహస్యము చేయుట- |
| 18:1-6 | పౌలు కొరింథులో అకుల అతని భార్యమైన ప్రిస్కిల్లలతో నుండుట. |
| 18:7-11 | కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మం పొందిరి. |
| 18:12-17 | గల్లియోను పౌలు |
| 18:18-23 | పౌలు సిరియకు తిరిగి వచ్చుట |
| 18:24-28 | అలెక్సంద్రియ వాడైన అపొల్లో అను నొక యూదునితో ఎఫెసులో |
| 19:1-7 | యోహాను శిష్యులు యేసు నామము నందు బాప్తిస్మము పొందుట |
| 19:8-12 | పౌలు ఎఫెసులో సమాజ మందిరములోనికి వెళ్లి ప్రసంగించుట |
| 19:13-20 | మాంత్రిక విద్య నభ్యసించిన అనేకులు పుస్తకములు కాల్చివేసిరి |
| 19:21-31 | పౌలు తన ప్రయాణము కొరకు ఏర్పాట్లు-ఎఫెసులో అల్లరులు |
| 19:32-41 | కరణము సమూహమును సముదాయించి సభను ముగించుట |
| 20:1-6 | పౌలు మాసిదోనియ, గ్రీసు, త్రోయలకు వెళ్లుట |
| 20:7-12 | ఐతుకుకు తిరిగి ప్రాణము పోయుట |
| 20:13-16 | పౌలు మిలేతుకు ప్రయాణము |
| 20:17-27 | మిలేతులో ఎఫెసు పెద్దలతో మాటలాడుట |
| 20:28-38 | వారు పౌలు మెడ మీద ముద్దుపెట్టుకొని, ఓడవరకు సాగనంపుట |
| 21:1-7 | పౌలు మిలేతు నుండి తూరుకు |
| 21:8-18 | అగబు అను ప్రవక్త-పరిశుద్ధాత్మ తనకు చెప్పిన సందేశము |



***Acts***

3

| | |
|---|---|
| 21:19-26 | పౌలు మొక్కుబడియున్న నలుగురితో కలిసి మొక్కుబడి చెల్లించుట |
| 21:27-40 | యెరూషలేములో అల్లరి-పౌలును పట్టుకొనుట |
| 22:1-21 | పౌలు తనకు కలిగిన దర్శనమును గూర్చి ప్రసంగించుట |
| 22:22-30 | పౌలు రోమా పౌరసత్వము పొందినట్లు చెప్పుకొనుట |
| 23:1-5 | పౌలు మహాసభ యెదుట సమాధానము చెప్పుట |
| 23:6-11 | రాత్రి ప్రభువు పౌలును దర్శించి, ధైర్యముగా నుండి రోమాలో కూడా అలాగుననే సాక్ష్యమీయవలెనని చెప్పుట |
| 23:12-22 | పౌలుకు విరోధముగా యూదులు పన్నిన కుట్ర |
| 23:23-24 | పౌలు కైసరయకు పంపబడుట |
| 23:25-35 | అధిపతియైన ఫేలిక్సుకు క్లౌదియ లూసియ వ్రాసిన లేఖ |
| 24:1-9 | తెర్తుల్లు అను న్యాయవాది పౌలు మీద తెచ్చిన పిర్యాదు |
| 24:10-21 | ఫేలిక్సు ఎదుట పౌలు యొక్క ప్రతివాదము |
| 24:22-27 | ఫేలిక్సు మిగుల భయపడి విమర్శ నిలుపుచేయుట |
| 25:1-12 | ఫేస్తుయెదుట తీర్పు-పౌలు కైసరు ఎదుటనే చెప్పుకొందుననుట |
| 25:13-27 | అగ్రిప్పయు బెర్నికేయు ఫేస్తు దర్శనము చేసుకొనుట |
| 26:1-11 | అగ్రిప్ప యెదుట పౌలు యొక్క ప్రతివాదము |
| 26:12-23 | తనకు కలిగిన దర్శనమును, చేసిన బోధలను గూర్చి చెప్పుట |
| 26:24-32 | పౌలు యొక్క నిర్దోషత్వమును అగ్రిప్పయు ఫేస్తును అంగీకరించుట |
| 27:1-11 | పౌలు రోమాకు ప్రయాణము-క్రేతుకు వెళ్లుట |
| 27:12-20 | తుఫాను తాకిడికి ఓడకు ప్రమాదము సంభవించుట |
| 27:21-29 | దేవదూత ద్వారా స్వప్నమందు పొందిన అభయము |
| 27:30-38 | పౌలు తనతో ఉన్నవారిని ధైర్యపరచుట |
| 27:39-44 | ఓడను మెట్ట పట్టించగా, అనివి కూరుకొని, అమరము బ్రద్దలగుట |
| 28:1-10 | పౌలుకు మిలేతులో స్నేహ భావముతో ఆతిథ్యము |
| 28:11-16 | పౌలు రోమా పట్టణము చేరుకొనుట |
| 28:17-22 | పౌలు రోమాలోని యూదులతో మాటలాడుట |
| 28:23-31 | రెండేళ్ళు అద్దె యింట కాపురము-యేసుక్రీస్తును గూర్చిన బోధ |

# THE ACTS OF THE APOSTLES

# అపొస్తలుల కార్యములు

*This book unites the Gospels to the Epistles. It contains many particulars concerning the apostles Peter and Paul, and of the Christian church from the ascension of our Saviour to the arrival of St. Paul at Rome, a space of about thirty years. St. Luke was the writer of this book; he was present at many of the events he relates, and attended Paul to Rome. But the narrative does not afford a complete history of the church during the time to which it refers, nor even of St. Paul's life. The object of the book has been considered to be, 1. To relate in what manner the gifts of the Holy Spirit were communicated on the day of Pentecost, and the miracles performed by the apostles, to confirm the truth of Christianity, as showing that Christ's declarations were really fulfilled. 2. To prove the claim of the Gentiles to be admitted into the church of Christ. This is shown by much of the contents of the book. A large portion of the Acts is occupied by the discourses or sermons of various persons, the language and manner of which differ, and all of which will be found according to the persons by whom they were delivered, and the occasions on which they were spoken. It seems that most of these discourses are only the substance of what was actually delivered. They relate nevertheless fully to Jesus as the Christ, the anointed Messiah.*

## ACTS 1

*Proofs of Christ's resurrection. (1-5)* 1 The former treatise have I
made, O Theophilus, of all that Jesus began both to do and teach,
*2* Until the day in which he was taken up, after that he through the
Holy Ghost had given commandments unto the apostles whom he
had chosen: *3* To whom also he shewed himself alive after his passion
by many infallible proofs, being seen of them forty days, and speaking
of the things pertaining to the kingdom of God: *4* And, being assembled
together with them, commanded them that they should not depart
from Jerusalem, but wait for the promise of the Father, which, saith
he, ye have heard of me. *5* For John truly baptized with water; but ye
shall be baptized with the Holy Ghost not many days hence.

## 1వ అధ్యాయము

### పీఠిక

ఓ థెయొఫిలా, యేసు తాను ఏర్పరచుకొనిన అపొస్తలులకు పరిశుద్ధాత్మ ద్వారా
ఆజ్ఞాపించిన 2 తరువాత ఆయన పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు, ఆయన
చేయుటకును, బోధించుటకును ఆరంభించిన వాటన్నిటిని గూర్చి నా మొదటి గ్రంథమును
రచించితిని 3 ఆయన శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారి కగపడుచు,
దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించుచు అనేక ప్రమాణములను రుజువులను



***Acts***

*4*



చూపి వారికి తన్నుతాను సజీవునిగా కనపరచుకొనెను. 4 ఆయన వారిని కలుసుకొని
ఈలాగు ఆజ్ఞాపించెను – మీరు యెరూషలేము నుండి వెళ్ళక, నా వలన వినిన తండ్రియొక్క
వాగ్దానము కొరకు కనిపెట్టుడి. 5 యోహాను నీళ్ళతో బాప్తిస్మమిచ్చెను గాని కొద్ది దినములలోగా
మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను.

*Our Lord told the disciples the work they were to do. The apostles met together at Jerusalem; Christ having ordered them not to depart thence, but to wait for the pouring out of the Holy Spirit. This would be a baptism by the Holy Ghost, giving them power to work miracles, and enlightening and sanctifying their souls. This confirms the Divine promise, and encourages us to depend upon it, that we have heard it from Christ; for in Him all the promises of God are yea and amen.*

*Christ's ascension. (6-11)* When they therefore were come
together, they asked of him, saying, Lord, wilt thou at this time restore
again the kingdom to Israel? *7* And he said unto them, It is not for
you to know the times or the seasons, which the Father hath put in
his own power. *8* But ye shall receive power, after that the Holy Ghost
is come upon you: and ye shall be witnesses unto me both in
Jerusalem, and in all Judaea, and in Samaria, and unto the uttermost
part of the earth. *9* And when he had spoken these things, while they
beheld, he was taken up; and a cloud received him out of their sight.
*10* And while they looked stedfastly toward heaven as he went up,
behold, two men stood by them in white apparel; *11* Which also said,
Ye men of Galilee, why stand ye gazing up into heaven? this same
Jesus, which is taken up from you into heaven, shall so come in like
manner as ye have seen him go into heaven.

### యేసు ఆరోహణము

6 కాబట్టి వారు కూడి వచ్చినప్పుడు– ప్రభువా, ఈ కాలమందు ఇశ్రాయేలునకు
రాజ్యమును మరల అనుగ్రహించెదవా? అని ఆయనను అడుగగా, ఆయన – 7 కాలములను,
సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు. దానిని తెలిసికొనుట మీ
పనికాదు. 8 అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక
మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములందంతట భూదిగంతముల
వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను. 9 ఈ మాటలు చెప్పి, వారు
చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండా ఒక
మేఘము ఆయనను కొనిపోయెను. 10 ఆయన వెళ్ళుచుండగా, వారు ఆకాశము వైపు తేరి
చూచుచుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన ఇద్దరు మనుష్యులు వారియొద్ద
నిలిచి 11 – గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు?
మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన ఈ యేసే, ఏ రీతిగా పరలోకమునకు
వెళ్ళుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి.

*They were earnest in asking about that which their Master never had directed or encouraged them to seek. Our Lord knew that his ascension and the teaching of the*

*Holy Spirit would soon end these expectations, and therefore only gave them a rebuke; but it is a caution to his church in all ages, to take heed of a desire of forbidden knowledge. He had given his disciples instructions for the discharge of their duty, both before his death and since his resurrection, and this knowledge is enough for a Christian. It is enough that He has engaged to give believers strength equal to their trials and services; that under the influence of the Holy Spirit they may, in one way or other, be witnesses for Christ on earth, while in heaven he manages their concerns with perfect wisdom, truth, and love. When we stand gazing and trifling, the thoughts of our Master's second coming should quicken and awaken us: when we stand gazing and trembling, they should comfort and encourage us. May our expectation of it be stedfast and joyful, giving diligence to be found of him blameless.*

*The apostles unite in prayer. (12-14)* Then returned they unto Jerusalem from the mount called Olivet, which is from Jerusalem a sabbath day's journey. *13* And when they were come in, they went up into an upper room, where abode both Peter, and James, and John, and Andrew, Philip, and Thomas, Bartholomew, and Matthew, James the son of Alphaeus, and Simon Zelotes, and Judas the brother of James. *14* These all continued with one accord in prayer and supplication, with the women, and Mary the mother of Jesus, and with his brethren.

## పన్నెండవ అపొస్తలుని ఏర్పరచుట

12 అప్పుడు వారు ఒలీవల వనమనబడిన కొండనుండి, యెరూషలేమునకు తిరిగి వెళ్లిరి. ఆ కొండ యెరూషలేమునకు విశ్రాంతి దినమున నడవదగినంత సమీపమున ఉన్నది. 13 వారు పట్టణములో ప్రవేశించి, తాము బసచేయుచుండిన మేడగదిలోనికి ఎక్కిపోయిరి. వారెవరనగా – పేతురు, యోహాను, యాకోబు, అంద్రెయ, ఫిలిప్పు, తోమా, బర్తలోమయి, మత్తయి, అల్ఫయి కుమారుడగు యాకోబు, జెలోతే అనబడు సీమోను, యాకోబు కుమారుడగు యూదా అనువారు. 14 వీరందరును, వీరితో కూడా కొందరు స్త్రీలును, యేసు తల్లియైన మరియయు, ఆయన సహోదరులును ఏక మనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండిరి.

*God can find hiding-places for his people. They made supplication. All God's people are praying people. It was now a time of trouble and danger with the disciples of Christ; but if any is afflicted, let him pray; that will silence cares and fears. They had now a great work to do, and before they entered upon it, they were earnest in prayer to God for his presence. They were waiting for the descent of the Spirit, and abounded in prayer. Those are in the best frame to receive spiritual blessings, who are in a praying frame. Christ had promised shortly to send the Holy Ghost; that promise was not to do away prayer, but to quicken and encourage it. A little company united in love, exemplary in their conduct, fervent in prayer, and wisely zealous to promote the cause of Christ, are likely to increase rapidly.*

*Matthias chosen in the place of Judas. (15-26)*And in those days Peter stood up in the midst of the disciples, and said, (the number of names together were about an hundred and twenty,) *16* Men and brethren, this scripture must needs have been fulfilled, which the Holy Ghost by the mouth of David spake before concerning Judas, which was guide to them that took Jesus. *17* For he was numbered



**Acts**

5



with us, and had obtained part of this ministry. *18* Now this man purchased a field with the reward of iniquity; and falling headlong, he burst asunder in the midst, and all his bowels gushed out. *19* And it was known unto all the dwellers at Jerusalem; insomuch as that field is called in their proper tongue, Aceldama, that is to say, The field of blood. *20* For it is written in the book of Psalms, Let his habitation be desolate, and let no man dwell therein: and his bishoprick let another take. *21* Wherefore of these men which have companied with us all the time that the Lord Jesus went in and out among us, *22* Beginning from the baptism of John, unto that same day that he was taken up from us, must one be ordained to be a witness with us of his resurrection. *23* And they appointed two, Joseph called Barsabas, who was surnamed Justus, and Matthias. *24* And they prayed, and said, Thou, Lord, which knowest the hearts of all men, shew whether of these two thou hast chosen, *25* That he may take part of this ministry and apostleship, from which Judas by transgression fell, that he might go to his own place. *26* And they gave forth their lots; and the lot fell upon Matthias; and he was numbered with the eleven apostles.

15 ఆ కాలమందు ఇంచుమించు నూట ఇరువది మంది సహోదరులు కూడి యుండగా పేతురు వారి మధ్య నిలిచి ఇట్లనెను – 16 “సహోదరులారా, యేసును పట్టుకొనిన వారికి త్రోవ చూపిన యూదాను గూర్చి పరిశుద్ధాత్మ దావీదు ద్వారా పూర్వము పలికిన లేఖనము నెరవేరవలసి యుండెను. 17 అతడు మనలో ఒకడుగా ఎంచబడినవాడై, ఈ పరిచర్యలో పాలుపొందెను. 18 ఈ యూదా ద్రోహమువలన సంపాదించిన రూకలనిచ్చి యొక పొలము కొనెను. అతడు తలక్రిందులుగా పడి నడిమికి బద్దలైనందున అతని పేగులన్నియు బయటికి వచ్చెను. 19 ఈ సంగతి యెరూషలేములో కాపురమున్న వారికందరికి తెలియవచ్చెను గనుక వారి భాషలో ఆ పొలము అకెల్దమ అనబడియున్నది; దానికి రక్తభూమి అని అర్థము. ఇందుకు ప్రమాణముగా – 20 (కీర్తనలు 69:25) “వారి పాళెము పాడవును గాక! వారి గుడారములలో ఎవడును ఉండక పోవును గాక” (కీర్తన 109:8) “వాని జీవిత దినములు కొద్దివగును గాక! వాని ఉద్యోగమును వేరొకడు తీసుకొనును గాక” అని వ్రాయబడియున్నది 21 కాబట్టి యోహాను బాప్తిస్మమిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మన యొద్దనుండి పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు, ఆయన మన మధ్య సంచరించుచుండిన కాలమంతయు 22 మనతో కలసియున్న వీరిలో ఒకడు, మనతో కూడా ఆయన పునరుత్థానమును గూర్చి సాక్షియై యుండుట ఆవశ్యకమని చెప్పెను. 23 అప్పుడు వారు యూస్తు అను మారుపేరుగల బర్సబ్బా అనబడిన యోసేపు, మత్తీయ అను ఇద్దరిని నిలువబెట్టి, 24 ఇట్లని ప్రార్థన చేసిరి – ‘అందరి హృదయములను ఎరిగియున్న ప్రభువా, 25 తన చోటికి పోవుటకు యూదా తప్పిపోయి పోగొట్టుకొనిన ఈ పరిచర్యలోను, అపొస్తలత్వములోను పాలుపొందుటకు వీరిద్దరిలో నీవు ఏర్పరచుకొనిన వానిని కనపరచు మనిరి. 26 అంతట వారు వీరిని గూర్చి చీట్లు వేయగా మత్తీయ పేరట చీటి వచ్చెను గనుక అతడు పదకొండుమంది అపొస్తలులతో కూడా లెక్కింపబడెను.

*The great thing the apostles were to attest to the world, was, Christ's resurrection; for that was the great proof of his being the Messiah, and the foundation of our hope in him. The apostles were ordained, not to wordly dignity and dominion, but to preach Christ, and the power of his resurrection. An appeal was made to God; "Thou, Lord, who knowest the hearts of all men," which we do not; and better than they know their own. It is fit that God should choose his own servants; and so far as he, by the disposals of his providence, or the gifts of his Spirit, shows whom he was chosen, or what he has chosen for us, we ought to fall in with his will. Let us own his hand in the determining everything which befalls us, especially in those by which any trust may be committed to us.*

## ACTS 2

*The descent of the Holy Spirit at the day of Pentecost. (1-4)* And
when the day of Pentecost was fully come, they were all with one
accord in one place. *2* And suddenly there came a sound from heaven
as of a rushing mighty wind, and it filled all the house where they
were sitting. *3* And there appeared unto them cloven tongues like as
of fire, and it sat upon each of them. *4* And they were all filled with
the Holy Ghost, and began to speak with other tongues, as the Spirit
gave them utterance.

## 2వ అధ్యాయము

### పరిశుద్ధాత్ముని ఆగమనం

పెంతెకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒక చోట కూర్చుండి
యుండిరి. 2 అప్పుడు వేగముగా వీచు బలమైన గాలి వంటి ఒక ధ్వని ఆకాశమునుండి
అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. 3 మరియు అగ్నిజ్వాలల
వంటి నాలుకలు విభాగింపబడినట్లుగా వారికి కనబడి వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ, 4
అందరు పరిశుద్ధాత్మతో నిండిన వారై, ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది
అన్యభాషలతో మాటలాడసాగిరి.

*We cannot forget how often, while their Master was with them there were strifes among the disciples which should be the greatest; but now all these strifes were at an end. They had prayed more together of late. Would we have the Spirit poured out upon us from on high, let us be all of one accord. And notwithstanding differences of sentiments and interests, as there were among those disciples, let us agree to love one another; for where brethren dwell together in unity, there the Lord commands his blessing. A rushing mighty wind came with great force. This was to signify the powerful influences and working of the Spirit of God upon the minds of men, and thereby upon the world. Thus the convictions of the Spirit make way for his comforts; and the rough blasts of that blessed wind, prepare the soul for its soft and gentle gales. There was an appearance of something like flaming fire, lighting on every one of them, according to John Baptist's saying concerning Christ; He shall baptize you with the Holy Ghost, and with fire. The Spirit, like fire, melts the heart, burns up the dross, and kindles pious and devout affections in the soul; in which, as in the fire on the altar, the spiritual sacrifices are offered up. They were all filled with the Holy Ghost, more than before. They were filled*







*with the graces of the Spirit, and more than ever under his sanctifying influences; more weaned from this world, and better acquainted with the other. They were more filled with the comforts of the Spirit, rejoiced more than ever in the love of Christ and the hope of heaven: in it all their griefs and fears were swallowed up. They were filled with the gifts of the Holy Ghost; they had miraculous powers for the furtherance of the gospel. They spake, not from previous though or meditation, but as the Spirit gave them utterance.*

*The apostles speak in divers languages. (5-13)*And there were
dwelling at Jerusalem Jews, devout men, out of every nation under
heaven. *6* Now when this was noised abroad, the multitude came
together, and were confounded, because that every man heard them
speak in his own language. *7* And they were all amazed and marvelled,
saying one to another, Behold, are not all these which speak
Galilaeans? *8* And how hear we every man in our own tongue, wherein
we were born? *9* Parthians, and Medes, and Elamites, and the dwellers
in Mesopotamia, and in Judaea, and Cappadocia, in Pontus, and Asia,
*10* Phrygia, and Pamphylia, in Egypt, and in the parts of Libya about
Cyrene, and strangers of Rome, Jews and proselytes, *11* Cretes and
Arabians, we do hear them speak in our tongues the wonderful works
of God. *12* And they were all amazed, and were in doubt, saying one
to another, What meaneth this? *13* Others mocking said, These men
are full of new wine.

5 ఆ కాలమున ఆకాశము క్రింద ఉండు ప్రతి జనములో నుండి వచ్చిన భక్తిగల
యూదులు యెరూషలేములో కాపురముండిరి. 6 ఈ శబ్దము కలుగగా జనులు గుంపులుగా
కూడి వచ్చి ప్రతి మనుష్యుడు తన తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి.
7 అంతట అందరు విభ్రాంతి నొంది, ఆశ్చర్యపడి ఇదిగో మాటలాడుచున్న వీరందరు
గలిలయులు కారా? 8 మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశపు భాషతో వీరు మాటలాడుట
మనము వినుచున్నామే, ఇదేమి? 9 పార్తీయులు, మాదీయులు, ఏలామీయులు,
మెసొపొతమియ, యూదయ, కప్పదొకియ, పొంతు, ఆసియ, ఫ్రుగియ, పంఫులియ, ఐగుప్తు
అను దేశములందలి వారు, 10 కురేనియ దగ్గర లిబియ ప్రాంతములయందు
కాపురమున్నవారు, రోమానుండి పరవాసులుగా వచ్చినవారు, యూదులు, యూదా
మతప్రవిష్టులు, 11 క్రేతీయులు, అరబీయులు మొదలైన మనమందరమును వీరు మన
భాషలతో దేవుని గొప్ప కార్యములను వివరించుట వినుచున్నామని చెప్పుకొనిరి. 12 అందరు
విభ్రాంతినొంది ఎటు తోచక యిదేమగునో అని ఒకనితో నొకడు చెప్పుకొనిరి. 13 కొందరైతే–
వీరు క్రొత్త మద్యముతో నిండియున్నారని అపహాస్యము చేసిరి.

*The difference in languages which arose at Babel, has much hindered the spread of knowledge and religion. The instruments whom the Lord first employed in spreading the Christian religion, could have made no progress without this gift, which proved that their authority was from God.*

*Peter's address to the Jews. (14-36)* But Peter, standing up with
the eleven, lifted up his voice, and said unto them, Ye men of Judaea,
and all ye that dwell at Jerusalem, be this known unto you, and hearken
to my words: *15* For these are not drunken, as ye suppose, seeing it

is but the third hour of the day. *16* But this is that which was spoken by the prophet Joel; *17* And it shall come to pass in the last days, saith God, I will pour out of my Spirit upon all flesh: and your sons and your daughters shall prophesy, and your young men shall see visions, and your old men shall dream dreams: *18* And on my servants and on my handmaidens I will pour out in those days of my Spirit; and they shall prophesy: *19* And I will shew wonders in heaven above, and signs in the earth beneath; blood, and fire, and vapour of smoke: *20* The sun shall be turned into darkness, and the moon into blood, before that great and notable day of the Lord come: *21* And it shall come to pass, that whosoever shall call on the name of the Lord shall be saved. *22* Ye men of Israel, hear these words; Jesus of Nazareth, a man approved of God among you by miracles and wonders and signs, which God did by him in the midst of you, as ye yourselves also know: *23* Him, being delivered by the determinate counsel and foreknowledge of God, ye have taken, and by wicked hands have crucified and slain: *24* Whom God hath raised up, having loosed the pains of death: because it was not possible that he should be holden of it. *25* For David speaketh concerning him, I foresaw the Lord always before my face, for he is on my right hand, that I should not be moved: *26* Therefore did my heart rejoice, and my tongue was glad; moreover also my flesh shall rest in hope: *27* Because thou wilt not leave my soul in hell, neither wilt thou suffer thine Holy One to see corruption. *28* Thou hast made known to me the ways of life; thou shalt make me full of joy with thy countenance. *29* Men and brethren, let me freely speak unto you of the patriarch David, that he is both dead and buried, and his sepulchre is with us unto this day. *30* Therefore being a prophet, and knowing that God had sworn with an oath to him, that of the fruit of his loins, according to the flesh, he would raise up Christ to sit on his throne; *31* He seeing this before spake of the resurrection of Christ, that his soul was not left in hell, neither his flesh did see corruption. *32* This Jesus hath God raised up, whereof we all are witnesses. *33* Therefore being by the right hand of God exalted, and having received of the Father the promise of the Holy Ghost, he hath shed forth this, which ye now see and hear. *34* For David is not ascended into the heavens: but he saith himself, The LORD said unto my Lord, Sit thou on my right hand, *35* Until I make thy foes thy footstool. *36* Therefore let all the house of Israel know assuredly, that God hath made that same Jesus, whom ye have crucified, both Lord and Christ.

### పెంతెకొస్తునాడు పేతురు ప్రసంగము

14 అయితే పేతురు ఆ పదునొకరితో కూడ లేచి నిలిచి బిగ్గరగా వారితో ఇట్లనెను – యూదయ మనుష్యులారా, యెరూషలేములో కాపురమున్న సమస్త జనులారా, ఇది మీకు తెలియుగాక, చెవియొగ్గి నా మాటలు వినుడి. 15 మీరు ఊహించినట్లు వీరు మత్తులు కారు, ప్రొద్దు పొడిచి జామయినా కాలేదు. 16 యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి యిదే, ఏమనగా–



***<u>Acts</u>***

*<u>7</u>*



17 అంత్యదినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను, మీ కుమారులు కుమార్తెలు ప్రవచించెదరు. మీ యౌవనులకు దర్శనములు కలుగును. మీ వృద్ధులు కలలు కందురు. 18 ఆ దినములలో నా దాసులమీదను నా దాసురాండ్రమీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు. పైన ఆకాశమందు మహత్కార్యములను, క్రింద భూమిమీద సూచక క్రియలను, రక్తమును, అగ్నిని, పొగ ఆవిరిని కలుగజేసెదను. 20 ప్రభువు ప్రత్యక్షమగు ఆ మహాదినము రాకముందు, సూర్యుడు చీకటిగాను, చంద్రుడు రక్తముగాను మారుదురు. 21 అప్పుడు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువారందరును రక్షణ పొందుదురు అని దేవుడు చెప్పుచున్నాడు. 22 ఇశ్రాయేలు వారలారా, ఈ మాటలు వినుడి. దేవుడు నజరేయుడగు యేసు చేత అద్భుతములను, మహత్కార్యములను సూచక క్రియలను మీ మధ్యను చేయించి ఆయనను తన వలన మెప్పుపొందిన వానిగా మీకు కనపరచెను. ఇది మీరే యెరుగుదురు. 23 దేవుడు నిశ్చయించిన సంకల్పమును, ఆయన భవిష్యత్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన ఈయనను మీరు దుష్టుల చేత సిలువవేయించి చంపితిరి. 24 మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము. గనుక దేవుడు మరణ వేదనలు తొలగించి ఆయనను లేపెను. ।

25 ఆయనను గూర్చి దావీదు ఇట్లనెను – నేనెల్లప్పుడు నా యెదుట ప్రభువును చూచుచుంటిని. ఆయన నా కుడి పార్శ్వమున నున్నాడు గనుక నేను కదల్చబడను. 26 కావున నా హృదయము ఉల్లసించును, నా నాలుక ఆనందించెను. మరియు నా శరీరము కూడ నిరీక్షణ కలిగి నిలకడగా ఉండును. 27 నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు. నీ పరిశుద్ధుని కుళ్ళుపట్టనీయవు. 28 నాకు జీవమార్గములు తెలిపితివి. నీ దర్శనమనుగ్రహించి నన్ను ఉల్లాసముతో నింపెదవు. 29 సహోదరులారా, మూల పురుషుడగు దావీదును గూర్చి మీతో నేను ధారాళముగా మాటలాడవచ్చు అతడు చనిపోయి సమాధి చేయబడెను అతని సమాధి నేటివరకు మన మధ్యనున్నది. 30 అతడు ప్రవక్తయై యుండెను గనుక అతని గర్భఫలములో నుండి అతని సింహాసనము మీద ఒకని కూర్చుండబెట్టుదును అని దేవుడు తనతో ప్రమాణ పూర్వకముగా ఒట్టుపెట్టుకొనిన సంగతి అతడెరిగి, 31 క్రీస్తు పాతాళములో విడువబడలేదనియు, ఆయన శరీరము కుళ్ళిపోలేదనియు, దావీదు ముందుగా తెలిసికొని, ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను. 32 ఈ యేసును దేవుడు లేపెను. దీనికి మేమందరము సాక్షులము. 33 కాగా ఆయన దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రి వలన పొంది, మీరు చూచుచు వినుచున్న దీనిని కుమ్మరించియున్నాడు. 34 దావీదు పరలోకమునకు ఎక్కి పోలేదు; అయితే అతడిట్లనెను. 35 నేను నీ శత్రువులను నీ పాదముల క్రింద పాదపీఠముగా నుంచువరకు, నీవు నా కుడి పార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను. 36 మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను.

*Peter's sermon shows that he was thoroughly recovered from his fall, and thoroughly restored to the Divine favour; for he who had denied Christ, now boldly confessed him. His account of the miraculous pouring forth of the Spirit, was designed to awaken the hearers to embrace the faith of Christ, and to join themselves to his church. It was the fulfilling the Scripture, and the fruit of Christ's resurrection and ascension, and proof of both. Though Peter was filled with the Holy Ghost, and spake with tongues as the Spirit gave him utterance, yet he did not think to set aside the Scriptures. Christ's scholars never learn above their Bible; and the Spirit is given, not to do away the Scriptures, but to enable us to understand, approve, and obey them. Assuredly none will escape the condemnation of the great day, except those who call upon the name of the Lord, in and through his Son Jesus Christ, as the Saviour of sinners, and the Judge of all mankind. From this gift of the Holy Ghost, Peter preaches unto them Jesus: and here is the history of Christ. Here is an account of his death and sufferings, which they witnessed but a few weeks before. His death is considered as God's act; and of wonderful grace and wisdom. Thus Divine justice must be satisfied, God and man brought together again, and Christ himself glorified, according to an eternal counsel, which could not be altered. And as the people's act; in them it was an act of awful sin and folly. Christ's resurrection did away the reproach of his death; Peter speaks largely upon this. Christ was God's Holy One, sanctified and set apart to his service in the work of redemption. His death and sufferings should be, not to him only, but to all his, the entrance to a blessed life for evermore. This event had taken place as foretold, and the apostles were witnesses. Nor did the resurrection rest upon this alone; Christ had poured upon his disciples the miraculous gifts and Divine influences, of which they witnessed the effects. Through the Saviour, the ways of life are made known; and we are encouraged to expect God's presence, and his favour for evermore. All this springs from assured belief that Jesus is the Lord, and the anointed Saviour.*

Three thousand souls converted. (37-41) Now when they heard
this, they were pricked in their heart, and said unto Peter and to the
rest of the apostles, Men and brethren, what shall we do? 38 Then
Peter said unto them, Repent, and be baptized every one of you in
the name of Jesus Christ for the remission of sins, and ye shall
receive the gift of the Holy Ghost. 39 For the promise is unto you,
and to your children, and to all that are afar off, even as many as the
Lord our God shall call. 40 And with many other words did he testify
and exhort, saying, Save yourselves from this untoward generation.
41 Then they that gladly received his word were baptized: and the
same day there were added unto them about three thousand souls.

37 వారు ఈ మాట విని హృదయములలో నొచ్చుకొని – సహోదరులారా, మేమేమి
చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా, 38 పేతురు – మీరు మారుమనస్సు
పొంది పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి.
అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు. 39 ఈ వాగ్దానము మీకును మీ
పిల్లలకును దూరస్థులందరకును అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన
వారికందరికి చెందునని వారితో చెప్పెను. 40 ఇంకను అనేక విధములైన మాటలతో
సాక్ష్యమిచ్చి – మీరు మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణ పొందుడని వారిని
హెచ్చరించెను. 41 కాబట్టి అతని వాక్యమునంగీకరించిన వారు, బాప్తిస్మము పొందిరి. ఆ
దినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి.



**Acts**

8



*From the first delivery of that Divine message, it appeared that there was Divine power going with it; and thousands were brought to the obedience of faith. But neither Peter's words, nor the miracle they witnessed, could have produced such effects, had not the Holy Spirit been given. Sinners, when their eyes are opened, cannot but be pricked to the heart for sin, cannot but feel an inward uneasiness. The apostle exhorted them to repent of their sins, and openly to avow their belief in Jesus as the Messiah, by being baptized in his name. Thus professing their faith in Him, they would receive remission of their sins, and partake of the gifts and graces of the Holy Spirit. To separate from wicked people, is the only way to save ourselves from them. Those who repent of their sins, and give up themselves to Jesus Christ, must prove their sincerity by breaking off from the wicked. We must save ourselves from them; which denotes avoiding them with dread and holy fear. By God's grace three thousand persons accepted the gospel invitation. There can be no doubt that the gift of the Holy Ghost, which they all received, and from which no true believer has ever been shut out, was that Spirit of adoption, that converting, guiding, sanctifying grace, which is bestowed upon all the members of the family of our heavenly Father. Repentance and remission of sins are still preached to the chief of sinners, in the Redeemer's name; still the Holy Spirit seals the blessing on the believer's heart; still the encouraging promises are to us and our children; and still the blessings are offered to all that are afar off.*

*The piety and affection of the disciples. (42-47)* And they continued
stedfastly in the apostles' doctrine and fellowship, and in breaking of
bread, and in prayers. *43* And fear came upon every soul: and many
wonders and signs were done by the apostles. *44* And all that believed
were together, and had all things common; *45* And sold their
possessions and goods, and parted them to all men, as every man
had need. *46* And they, continuing daily with one accord in the temple,
and breaking bread from house to house, did eat their meat with
gladness and singleness of heart, *47* Praising God, and having favour
with all the people. And the Lord added to the church daily such as
should be saved.

## క్రైస్తవ సంఘు, జీవిత విధానం

42 వీరు అపొస్తలులు బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుట
యందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి. 43 అప్పుడు ప్రతివానికిని
భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములును సూచక క్రియలును అపొస్తలుల
ద్వారా జరిగెను. 44 విశ్వసించిన వారందరు ఏకముగా కూడి, తమకు కలిగినదంతయు
సమిష్టిగా ఉంచుకొనిరి. 45 ఇదియును గాక వారు తమ చర స్థిరాస్థులను అమ్మి అందరికి
వారి వారి అక్కరలకొలది పంచిపెట్టిరి. 46 మరియు వారేక మనస్కులై, ప్రతిదినము
దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింటా రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు,
ప్రజలందరి వలన దయపొందినవారై,47 ఆనందముతోను, నిష్కపటమైన హృదయముతోను
ఆహారము పుచ్చు కొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము
వారితో చేర్చుచుండిరి.

*In these verses we have the history of the truly primitive church, of the first days of it; its state of infancy indeed, but, like that, the state of its greatest innocence. They*

*kept close to holy ordinances, and abounded in piety and devotion; for Christianity, when admitted in the power of it, will dispose the soul to communion with God in all those ways wherein he has appointed us to meet him, and has promised to meet us. The greatness of the event raised them above the world, and the Holy Ghost filled them with such love, as made every one to be to another as to himself, and so made all things common, not by destroying property, but doing away selfishness, and causing charity. And God who moved them to it, knew that they were quickly to be driven from their possessions in Judea. The Lord, from day to day, inclined the hearts of more to embrace the gospel; not merely professors, but such as were actually brought into a state of acceptance with God, being made partakers of regenerating grace. Those whom God has designed for eternal salvation, shall be effectually brought to Christ, till the earth is filled with the knowledge of his glory.*

## ACTS 3

*A lame man healed by Peter and John. (1-11)* Now Peter and John
went up together into the temple at the hour of prayer, being the
ninth hour. *2* And a certain man lame from his mother's womb was
carried, whom they laid daily at the gate of the temple which is called
Beautiful, to ask alms of them that entered into the temple; *3* Who
seeing Peter and John about to go into the temple asked an alms.
*4* And Peter, fastening his eyes upon him with John, said, Look on
us. *5* And he gave heed unto them, expecting to receive something of
them. *6* Then Peter said, Silver and gold have I none; but such as I
have give I thee: In the name of Jesus Christ of Nazareth rise up and
walk. *7* And he took him by the right hand, and lifted him up: and
immediately his feet and ankle bones received strength. *8* And he
leaping up stood, and walked, and entered with them into the temple,
walking, and leaping, and praising God. *9* And all the people saw him
walking and praising God: *10* And they knew that it was he which sat
for alms at the Beautiful gate of the temple: and they were filled with
wonder and amazement at that which had happened unto him. *11* And
as the lame man which was healed held Peter and John, all the people
ran together unto them in the porch that is called Solomon's, greatly
wondering.

## 3వ అధ్యాయము

### కుంటి బిక్షకుడు స్వస్థత నొందుట

పగలు మూడు గంటలకు ప్రార్థన కాలమున పేతురును యోహానును
దేవాలయమునకు ఎక్కి వెళ్ళుచుండగా; 2 పుట్టినది మొదలుకొని కుంటివాడైన ఒక మనుష్యుడు
మోసికొనిపోబడుచుండెను. వాడు దేవాలయములోనికి వెళ్ళువారిని భిక్షమడుగుటకు కొందరు
ప్రతిదినము వానిని శృంగారమను దేవాలయపు ద్వారము నొద్ద ఉంచుచు వచ్చిరి.
3 పేతురును, యోహానును, దేవాలయములో ప్రవేశింపబోవు చున్నప్పుడు వారు చూచి
బిక్షమడుగగా, 4 పేతురును యోహానును వానిని తేరి చూచి – మా తట్టు చూడుమనిరి.
5 వాడు వారి యొద్ద ఏమైనను దొరకునని కనిపెట్టుచు వారియందు లక్ష్యముంచెను.
6 అంతట పేతురు – వెండి బంగారములు నా యొద్ద లేవుగాని, నాకు కలిగినదే







నీకిచ్చుచున్నాను నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని చెప్పి 7 వాని కుడిచెయ్యి
పట్టుకొని లేవనెత్తెను. వెంటనే వాని పాదములను చీలమండలును బలము పొందెను. 8
వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను. నడచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు
వారితో కూడా దేవాలయము లోనికి వెళ్ళెను. 9 వాడు నడచుచు దేవుని స్తుతించుట
ప్రజలందరు చూచి, 10 శృంగారమను దేవాలయపు ద్వారమునొద్ద బిక్షము కొరకు
కూర్చుండిన వాడు వీడే అని గుర్తెరిగి వానికి జరిగిన దానిని చూచి విస్మయముతో నిండి
పరవశులైరి. 11 వాడు పేతురును యోహానును పట్టుకొని యుండగా ప్రజలందరు
విస్మయమొంది సొలొమోను మంటపములో ఉన్నవారి యొద్దకు గుంపుగా పరుగెత్తి వచ్చిరి.

*The apostles and the first believers attended the temple worship at the hours of prayer. Peter and John seem to have been led by a Divine direction, to work a miracle on a man above forty years old, who had been a cripple from his birth. Peter, in the name of Jesus of Nazareth, bade him rise up and walk. Thus, if we would attempt to good purpose the healing of men's souls, we must go forth in the name and power of Jesus Christ, calling on helpless sinners to arise and walk in the way of holiness, by faith in Him. How sweet the thought to our souls, that in respect to all the crippled faculties of our fallen nature, the name of Jesus Christ of Nazareth can make us whole! With what holy joy and rapture shall we tread the holy courts, when God the Spirit causes us to enter therein by his strength!*

*Peter's address to the Jews. (12-26)* And when Peter saw it, he
answered unto the people, Ye men of Israel, why marvel ye at this? or
why look ye so earnestly on us, as though by our own power or holiness
we had made this man to walk? *13* The God of Abraham, and of Isaac,
and of Jacob, the God of our fathers, hath glorified his Son Jesus;
whom ye delivered up, and denied him in the presence of Pilate, when
he was determined to let him go. *14* But ye denied the Holy One and
the Just, and desired a murderer to be granted unto you; *15* And killed
the Prince of life, whom God hath raised from the dead; whereof we
are witnesses. *16* And his name through faith in his name hath made
this man strong, whom ye see and know: yea, the faith which is by
him hath given him this perfect soundness in the presence of you
all. *17* And now, brethren, I wot that through ignorance ye did it, as
did also your rulers. *18* But those things, which God before had shewed
by the mouth of all his prophets, that Christ should suffer, he hath
so fulfilled. *19* Repent ye therefore, and be converted, that your sins
may be blotted out, when the times of refreshing shall come from the
presence of the Lord; *20* And he shall send Jesus Christ, which before
was preached unto you: *21* Whom the heaven must receive until the
times of restitution of all things, which God hath spoken by the mouth
of all his holy prophets since the world began. *22* For Moses truly
said unto the fathers, A prophet shall the Lord your God raise up
unto you of your brethren, like unto me; him shall ye hear in all
things whatsoever he shall say unto you. *23* And it shall come to
pass, that every soul, which will not hear that prophet, shall be
destroyed from among the people. *24* Yea, and all the prophets from
Samuel and those that follow after, as many as have spoken, have
likewise foretold of these days. *25* Ye are the children of the prophets,

and of the covenant which God made with our fathers, saying unto
Abraham, And in thy seed shall all the kindreds of the earth be blessed.
*26* Unto you first God, having raised up his Son Jesus, sent him to
bless you, in turning away every one of you from his iniquities.

### దేవాలయములో పేతురు ప్రసంగించుట

12 పేతురు దీనిని చూచి ప్రజలతో ఇట్లనెను– ఇశ్రాయేలీయులారా, మీరు వీని
విషయమై ఎందుకు ఆశ్చర్యపడుచున్నారు? మా సొంత శక్తి చేతనైనను భక్తిచేతనైనను
నడువను వీనికి బలమిచ్చినట్టుగా మీరెందుకు మా తట్టు తేరి చూచుచున్నారు.
13 అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు అను వారి దేవుడు అనగా మన పితరుల దేవుడు తన
సేవకుడైన యేసును మహిమ పరచియున్నాడు. మీరాయనను అప్పగించితిరి. పిలాతు
ఆయనను విడుదల చేయుటకు నిశ్చయించినప్పుడు మీరు అతని యెదుట ఆయనను
నిరాకరించితిరి. 14 మీరు పరిశుద్ధుడును, నీతిమంతుడైన వానిని నిరాకరించి నరహంతకుడైన
మనుష్యుని మీకు అనుగ్రహింపుమని అడిగితిరి. 15 మీరు జీవాధిపతిని చంపితిరి కానీ
దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను, అందుకు మేము సాక్షులము. 16 ఆయన
నామమందలి విశ్వాసమూలముగా ఆయన నామమే మీరు చూచి ఎరిగియున్న వీనిని
బలపరచెను. ఆయన వలన కలిగిన విశ్వాసమే మీయందరి యెదుట వీనికి ఈ పూర్ణ
స్వస్థత కలుగజేసెను. 17 సహోదరులారా, మీరును, మీ అధికారులును తెలియక చేసితిరని
నాకు తెలియును. 18 అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడునని సమస్త ప్రవక్తల నోట
ముందుగా ప్రచురపరచిన విషయములను ఈలాగు నెరవేర్చెను. 19 ప్రభువు సముఖమునుండి
విశ్రాంతి కాలములు వచ్చునట్లును, 20 మీ కొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన
పంపునట్లును, మీ పాపములు తుడిచి వేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది
తిరుగుడి. 21 అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ
ప్రవక్తల నోట పలికించెను. అంతవరకు యేసు పరలోక నివాసియైయుండుట ఆవశ్యకము.
22 మోషే ఇట్లనెను– ప్రభువైన దేవుడు నావంటి ఒక ప్రవక్తను మీ సహోదరులలో నుండి
మీ కొరకు పుట్టించును. ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరాయన
మాట వినవలెను. 23 ఆ ప్రవక్త మాట విననివాడు ప్రజలలో నుండకుండ సర్వనాశన
మగునని నెను. 24 మరియు సమూయేలు మొదలుకొని ఎందరు ప్రవక్తలు ప్రవచించిరో
వారందరు ఈ దినమును గూర్చి ప్రకటించిరి. 25 ఆ ప్రవక్తలకును, దేవుడు అబ్రాహాముతో
నీ సంతానమందు భూలోకవంశములన్నియు ఆశీర్వదింపబడునని చెప్పి మీ పితరులతో
చేసిన నిబంధనకును మీరు వారసులైయున్నారు. 26 దేవుడు తన సేవకుని పుట్టించి మీలో
ప్రతివానిని వాని దుష్టత్వమునుండి మళ్ళించుట వలన మిమ్మునాశీర్వదించుటకు ఆయనను
మొదట మీ యొద్దకు పంపెనని చెప్పెను.

*Observe the difference in the manner of working the miracles. Our Lord always spoke as having Almighty power, never hesitated to receive the greatest honour that was given to him on account of his Divine miracles. But the apostles referred all to their Lord, and refused to receive any honour, except as his undeserving instruments. This*







